నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 28, మార్చి 2024 పేజీలు - 8

# జిల్లాలో లైసెన్స్ కలిగిన ఆయుధాలు వెంటనే డిపాజిట్ చేయాలి

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల కోడ్ విడుదలైన నేపథ్యంలో జిల్లా పరిధిలోని మొత్తం 136 ఆయుధాలకు లైసెన్స్‌లు కలిగి ఉన్నాయని వాటిని వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా జిల్లా పోలీసు కార్యాలయంలో డిపాజిట్ చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశారు జారీ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోనుటకు, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాబట్టి ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం, లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై ఎన్నికల నిబంధనల మిగతా 2లో

# రెండు నియోజకవర్గాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులను పరిశీలిన

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్




చివ్వెంల మేజర్ న్యూస్ః సూర్యాపేట, కోదాడ నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్. బుధవారం సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల గ్రా, జిలాల పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎస్ నెంబర్ 202,203 కలెక్టర్ పరిశీలించారు. చివ్వెంల పరిధిలో గల 47 పోలీంగ్ స్టేషన్ వివరాలను ఏఎంఎఫ్, బిఎంఎఫ్‌ల గురించి తహసిల్దార్ సిహెచ్ కృష్ణయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో పనులు జరిగిన తర్వాత కొన్ని చోట్ల కంకర, రాళ్లు, అలాగే వదిలి వేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి పని పూర్తయిన వెంటనే తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం నామవరం గ్రామంలోని జిలా పరిషత్ హైస్కూల్ నందు పిఎస్ నెంబర్ 37,38 కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ల వద్ద ర్యాంప్ నిర్మాణం తప్పకుండా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోతె తహసిల్దార్ కె . సంఘమిత్ర, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీవోలు హరిసింగ్, గోపి, డిఈ పాండు, ఏఈలు మౌనిక, మణికంఠ, జనార్ధన్, ఆర్ఐ అజయ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్





నల్గొండ జిల్లా బ్యూరో

2023-24 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలను కల్పించాలని రెవిన్యూ అదన పు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈ నెల 28 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందిగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ వంటి మౌళిక సదుపాయలను కల్పించాలని అన్నారు. ధాన్యం సగటు నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయంపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ ధాన్యానికి 2203 రూపాయల మద్దతు ధరను, సాధారణ 2183 మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వర రావు, డిఆర్డీ నాగిరెడ్డి, డిసిఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా తూనికలు కొలతల అధికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న మంత్రి వెంకట రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ రన్ ఫర్ జీసస్, ఈస్టర్ పండుగ పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ, సినిమాటో గ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు మరణ అనంతరం తిరిగి మూడవరోజు పునరుత్థాన జరిగే ఈస్టర్ పండగకు ముందు రోజు రన్ ఫర్ జీసస్ భారీ ఎత్తున ఏర్పాటు చేయడం అభినందనీయమని, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, తాను కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు ప్రీతి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి సుమారు 3000 మంది పాల్గొంటారని, ప్రతి ఒక్కరికి క్యాప్‌లను, టీ షర్ట్‌లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రశాంత్ కుమార్, ఫెలోషిప్ అధ్యక్షులు కత్తి డేవిడ్ రాజు, కార్యదర్శి పి.సైమన్, కోశాధికారి రవికుమార్, గౌరవ అధ్యక్షులు ఎం యేసయ్య, ఉపాధ్యక్షులు ఎస్‌కె.జాన్‌బాబు, ఆర్.తిమోతి, సిఎస్ఐ సెకరెటరీ సంపూర్ణ దేవి, కనగల్లు అధ్యక్షులు సామ్యూల్ జేమ్స్, తిప్పర్తి అధ్యక్షులు పేర్ల శాంసన్, సుమారు 35 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు ఫీజ్ తగ్గించాలి : నాగార్జున ముదిరాజ్

వివరాలు 2లో

# శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజైన బుధవారం స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సామేల్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తొలిసారిగా ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పేలపూడి సత్యనారాయణ చౌదరి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, సభ్యులు బయ్యని రాజు, కోమటి మత్సగిరి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# గుండగోని మైసయ్య 25వ వర్ధంతి

## నివాళులర్పించిన బిజెపి నాయకులు





నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః గుండగోని మైసయ్య గౌడ్ 25వ వ ర్ధంతి సందర్భంగా ప్రకాశం బజారు వద్ద గల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం బిజెపి జిల్లా కార్యలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు గుండెగోని భరత్, శ్రీను, నాగయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గార్లపాటి జితేంద్ర కుమార్, కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి, నూకల వెంకట నారాయణ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర నాయకులు చింత ముత్యాలరావు, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పోతెపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, పోతేపాక లింగస్వామి, ఉపాధ్యక్షులు దర్శనం వేణు, మిరాయాల వెంకటేశం, మండల వెంకన్న, జిల్లా కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, రావిరాల వెంకట్, గుర్రం వెంకన్న, గడ్డం మహేష్, సిద్దు, యువ మోర్చా నాయకులు రేపల్లే కిరణ్, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, కనగల్ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, తీరందాసు కనకయ్య, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవార్డు అందుకున్న దందేపల్లి సరోజ



నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే స్మారక అవార్డును అందుకున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల నల్లగొండ జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజకు అభినందనలు.

# జిల్లాలో లైసెన్స్ కలిగిన ఆయుధాలు వెంటనే డిపాజిట్ చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.

# వైస్ ఎంపీపీగా లిక్కి గురవమ్మ





కోదాడ, మేజర్న్యూస్ : కోదాడ వైస్ ఎంపీపీగా లిక్కి గురవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీఓ సూర్యనారాయణ ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. 11 మంది ఎంపీటీసీలకు గాను ఇద్దరు చనిపోగా, ముగ్గురు ఎంపిటీసీలు హాజరుకాలేదు. ఆరుగురు ఎంపీటీసీల్లో తొగర్రాయి ఎంపీటీసీ లిక్కి గురవమ్మ ఒక్కరే నామినేషన్ వేయడంతో వైస్ ఎంపీపీగా ఎన్నికైనట్లు ఆర్డీఓ ప్రకటించారు.

**వైస్ ఎంపీపీ గురవమ్మకు అభినందనలు**

వైస్ ఎంపీపీ గురవమ్మకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. తూమాటి వరప్రసాద్ రెడి, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపీడీఓ రామచంద్రరావు, జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఇర్ల సీతారాంరెడ్డి, ఎంపీటీసీలు అభినందనలు తెలిపారు.

# ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ఆర్జెసి కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ టౌన్, మేజర్న్యూస్ : ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ఆర్జెసి కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. ఎం ఎస్ కళాశాల ఆవరణలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మాతంగి ప్రభాకర్ రావు, కుడుముల స్వామి దాస్, ఏఎస్సై కొంగల వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటేశ్వర్లు, గందం బుచ్చారావు, శౌరి, కిరణ్, గురవయ్య, వెంకటరత్నం, సోమపంగు శ్రీనివాసులు, రమేష్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

## చైర్మన్ నీలా సత్యనారాయణ

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కాలేజ్ చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్కు చెందిన ఐటీ సంస్థ




క్వెస్ కార్పొరేషన్ హెచ్ఆర్ మేనేజర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ జరిగాయన్నారు. 31 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వివరించారు. వీరికి వార్షిక వేతనం రూ.2.4 లక్షలు ఉంటుందన్నారు. పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గాంధి, ఎజాజ్ తదితరులు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# ఉత్సవమూర్తులకు చక్రస్నానాలు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి కళ్యాణోత్సవం నిర్వహించిన విషయం తెలిసిందే. ఉత్సవమూర్తులకు చక్రస్నానాలు నిర్వహించారు. పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిసినట్లు ఆలయ చైర్మన్, ధర్మకర్త ముడుంబై వేణుగోపాలాచార్యులు పేర్కొన్నారు. అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీ గురవమ్మకు గ్రామస్తుల అభినందనలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ వైస్ ఎంపీపీగా లిక్కి గురవమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు గ్రామస్తులు అభినందించారు. అమరనాయిని వెంకటేశ్వరరావు, గుండపనేని ప్రభాకర్, పట్టాభిరెడ్డి, మదన్మోహన్, జె వెంకటేశ్వర్లు, వేనేపల్లి నర్సింహారావు, కాసాని పుల్లయ్య, నర్సింహారావు, కృష్ణయ్య, రామయ్య, విక్కీ, కిన్నెర భిక్షం, బ్రహ్మం పాల్గొన్నారు.

# శ్రీ సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో మహాపూర్ణాహుతి

## అమరనాయిని వెంకటేశ్వరరావు – సంధ్య



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. చక్రస్నానం, ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అమరనాయిని వెంకటేశ్వరరావు, సంధ్య, ఆలయ ధర్మకర్తలు యాదా వెంకటేశ్వర్లు, సురేష్, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, ఎర్రయ్య పాల్గొన్నారు.

# ఆకుపాముల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

### తల్లి కుమారుడు మృతి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలపరిధిలోని ఆకుపాముల శివార్లలో ట్రాక్టర్ నుద్విచక్ర వాహనం వెనుక నుండి ఢీ కొట్టిన సంఘటనలో తల్లి కుమారుడు మృతి చెందారు. వీరు మేళ్ళ చెరువు మండలం కందిబండ గ్రామనికి చెందిన రాంబాయమ్మ, వెంకట్ నర్సయ్యగా గుర్తించారు. మృతదేహాలను శవ పరీక్షల నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాల కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అంజి రెడ్డి తెలిపారు.

# విద్యుధ్ఘాతంతో పాడి గేదే మృతి



తిరుమలగిరి సాగర్ మేజర్‌న్యూస్ : మండలంలోని అల్వాల గ్రామంకు చెందిన రావులపాటి సైదులు, తండ్రి చంద్రయ్య అనే నిరుపేద దళిత కుటుంబమునకు చెందిన ఆయన పాడి గేదెను పెంచుకుంటూ పాల ద్వారా వచ్చిన ఆదాయంతో తన కుటుంబం జీవనం సాగిస్తున్నది. రోజు మాదిరిగా మేతకు పోయిన గేదే బుధవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బుష్ వైర్ తాకి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదె విలువ 60 వేలు ఉంటుందని బాధితుడు రావుల పాటి సైదులు రోదిస్తూ తెలిపారు. తమ కుటుంబంను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

# ఎలక్ట్రికల్, హార్డ్ వేర్ షాప్‌లో అగ్నిప్రమాదం





భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేం ద్రంలోని గాయ త్రి ఎలక్ట్రానిక్, హార్డ్‌వేర్ షాపులో మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే షాప్ యజమాని సీత శేఖర్ రాత్రి 9.30 గంటలకు షాపు బందు చేసి ఇంటికి వెళ్ళగా 10.30 గంటలకు పక్కనే ఉన్న చికెన్ షాప్ యజమాని ఫోన్ ద్వారా తనకు షాప్ లో నుండి మంటలు వస్తున్నాయని చెప్పడంతో వెంటనే శేఖర్ వచ్చి చూసేసరికి షాప్ మొత్తం పూర్తిగా తగలబడుతుండగా స్థానికుల సాయంతో మంటలను ఆర్పారు. ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సుమారు 7 లక్షల వరకు నష్టం వాటిల్లిందని షాపు యజమాని శేఖర్ తెలిపారు.

# రాజ వర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు

### మాల్ పద్మావతి హాస్పిటల్‌లో ఘనంగా సంబరాలు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవర కొండ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి.యన్.రెడ్డి మాక్స్ క్యూర్ హాస్పిటల్, మాల్ పద్మావతి హాస్పిటల్ చైర్మన్ యసాని రాజ వర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భం గా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, మ్యాక్స్ కూర్ హాస్పిటల్స్ సిబ్బంది, మాల్ పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి,కిషన్, నీలా విటల్, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, గ్యార ఓంకార్, జి.వెంకటేష్, పత్రికా విలేకరులు, మిత్రులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాల్ పద్మావతి హాస్పిటల్‌లో హాస్పిటల్స్ సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పోల అశోక్, పద్మావతి హాస్పిటల్ ఇన్చార్జి చంద్రశేఖర్, రమేష్ ఉన్నారు.

# పాము కాటుతో పదో తరగతి విద్యార్థి మృతి





మోత్కూర్, మేజర్‌న్యూస్ః పాము కాటుతో పదో తరగతి విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, విద్యార్థి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ముక్కెర్ల కుమార్, మమతల కుమారుడు ఉమేష్(15) మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా కట్ల పాము కాటు వేసింది. ఉమేష్‌ను చికిత్స కోసం భువనగిరికి ఆటోలో తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు క న్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# నీటి కుంటలో పడి యువకుడు మృతి

### పరామర్శించిన ప్రభుత్వ విప్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రమాద వశాత్తు నీటి కుంటలో పడి యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం యాదగిరిగుట్ట మండలం మాల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...కర్రె నర్సింహులు పారిజాత దంపతులకు ముగ్గురు మగ పిల్లలు. వీరిలో పెద్ద కుమారుడు నవీన్ (27) తమ సొంత వ్యవసాయంతో పాటు ఓ మామిడి తోటకు కాపలాదారుడిగా ఉంటున్నాడు. యధావిధిగా తోటకు వెళ్ళిన నవీన్ మామిడి తోట అవసరాల కోసం నిర్మించిన కృత్రిమ నీటికుంటలో జారి పడడం జరిగింది. ఆలస్యంగా గమనించిన ఇరుగుపొరుగు వారు కుంటలోని నీటిని కాలి చేసి నవీన్ ను బయటకు తీశారు. అప్పటికే నవీన్ మృతి చెందినట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా నవీన్ కు గత ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. మృతుడు నవీన్.. బీఆర్ఎస్ నేత కర్రె వెంకటయ్య సోదరుడి కుమారుడు. నవీన్ మృతి వార్త తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మల్లాపురం గ్రామానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శోకార్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీటీసీ క విజయ, కాంగ్రెస్ నేత కర్రె వీరయ్య తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జెల్లెల్ల లక్ష్మమ్మ పెంటయ్య కూతురు వివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్ లో జరిగింది, వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగి నరసింహ, గాదె పారిజాత, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, కోనూరు ముత్తయ్య, బండ రంగారెడ్డి, ఆవుల శ్రీధర్, ఉడతల శీను, మోటె నరేందర్, కళ్లెం స్వామి, జడల శాంతి, కొండగడప చింటూ, పావిరాల నరసింహ, కర్రెశీను, ఐలయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ మేజర్ న్యూస్ః మర్రిగూడ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్ అన్న కూతురు వివాహ వేడుకకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వెన్నమనేని రవీందర్‌రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ జెడ్పిటిసి మేదరి యాదయ్య, జముల వెంకటేష్ గౌడ్, ముద్దం నరసింహ గౌడ్, మాధగోని శ్రీనివాస్ వంపు వెంకట్ తదితరులు హాజరయ్యారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వేసవికాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాల ని మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయా గ్రామపం చాయతీలలో ఉన్న బోర్లను చేతిపంపులను పరిశీలించి నీటి ఎద్దడి ఉన్న గ్రామపం చాయతీలలో అద్దె బోర్లు తీసుకోవడానికి ప్రతిపాదనలు పంపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, పంచాయతీ కార్యదర్శులు శర్మ, ఫరూక్, అనిల్, సత్యవతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కార్యదర్శిగా గంగాదేవి విజయ్ ముదిరాజ్



భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి మండల కార్యదర్శిగా ఉదయం పోచంపల్లి మండల పరిధిలో కప్రాయపల్లి గ్రామానికి చెందిన గంగదేవి విజయ్ ముదిరాజ్ నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్ తెలిపారు. బుధవారము గంగదేవి విజయ్ ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మండల పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని, నా మీద నమ్మకంతో నా నియమాకానికి కృషిచేసిన బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజు యాదవ్, తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నారసింహుడి సేవలో భారత నావికా దళాధిపతి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని బుధ వారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆర్.హరి కుమార్ పివిఎస్ఎం, ఏవిఎస్ ఎం, విఎస్ఎం, ఏడిసి భారత నావికా దళాధిపతి వీరికి ఆలయ అర్చకులు పూర్వ కుంభ స్వాగతం పలికారు. వారు శ్రీ స్వామి వారిని తను సందర్శించిన దేవాలయ ములలో ఈ దేవాలయము అద్భుతమైన దేవాలయముగా అభివర్ణించారు. శ్రీ స్వా మి వారి దర్శనము వల్ల ఎంతో ఆధ్యాత్మికతను, ఎంతో పవిత్ర అనుభూతిని పొందా నని పేర్కొన్నారు. ఆలయ నిర్వహణ తీరును కొనియాడారు. ఆలయ కార్య నిర్వహ ణాదికారి భాస్కర్‌రావుకి ప్రత్యేకముగా అభినందిస్తూ కృత్ణతలు తెలియజేసారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



శాలిగౌరారం మేజర్‌న్యూస్ ః ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బైరవునిబండ మాజీ సర్పంచ్ దండా రేణుక అశోక్‌రెడి బుధవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈదులకంటి జానయ్య, పడాల హర్షితకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరిగే శంబయ్య, పండాల శంకరయ్య, దండ చంద్రారెడ్డి, లక్ష్మణచారి, ఎస్‌కె గౌస్, వాడపల్లి సైదులు, వాడపల్లి లతీఫ్, ఈదుల కంటి రేణుక పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో పంచాయతీ సెక్రటరీ

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మండలం గ్రామ సెక్రటరీ కిరణ్ ఇంటి నిర్మాణ అనుమతి కోసం 3000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఇది వరేకే 5000 లంచం తీసుకున్నట్లు సమాచారం.

# ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించండి

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఐ సూచన



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించే దిశగా పాలకులు ఆలోచన చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు ప్రభుత్వాలకు విజప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వివిధ జనాకర్షక ప్రకటిస్తున్నా బూర్జువా పార్టీలు ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించే దిశగా ఆలోచన చేయాలని ఉచిత విద్యను కార్పోరేట్ పాఠశాలల, కళాశాల స్థాయిలో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు అందిస్తే వారు ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించి వారు తమకు తమ కుటుంబాలకు అవసరమైనవి సమకూర్చుకుంటారని, అంతేగాని ప్రభుత్వాలు ఇచ్చే బిచ్చాలకోసం ఎదురు చూడరని, ఉచిత గొర్రెల పంపీణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ కిలో రూపాయి బియ్యం లాంటి జనాకర్షక పథకాలు ఎత్తివేసి అట్టి నిధులను ఉచిత విద్య, వైద్యం కోసం మళ్లించాలి ఆయన సూచించారు. సీనియర్ కమ్యునిస్టు నాయకుడు ఎం. వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, వ్యవసాయ కార్మికులకు జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న, ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

# నేటికి ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

## మండలంలో 70 శాతం ముగిసిన వరి కోతలు

## కేంద్రాలలో గన్ని బ్యాగులు, కాంటలు కొరత

## మిల్లర్లకు అమ్ముకుంటున్న రైతులు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః వరి ధాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కోతలు ప్రారంభమైనా ఇంకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది. మండలంలో ప్రస్తుతం యాసంగి సీజన్ వరి కోతలు ఇప్పటికే 70 శాతం ముగిశాయి. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రాసులు పోశారు. పంట దిగుబడులు గణనీయంగా తగ్గనున్నాయి. గతంలో 13 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో రామంజపురం, గురజాల, బైరవునిబండ, చిత్తలూరు, ఆకారం గ్రామాలలో ఏర్పాటు చేయగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో శాలిగౌరారం, తిరుమలరాయినిగూడెం, అడ్లూరు, మాదారం కలాన్ గ్రామాలలో కొనగోలు ఏర్పాటు చేశారు. ఎన్‌డిఎంఎస్ ఆధ్వర్యంలో ఎన్జీ కొత్తపల్లి, తుడిమిడి, రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో రామగిరి, మనిమద్దె గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. నేటికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిల్లర్లకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. మద్దతు ధర అందించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



# రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి



భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల పంట అధిక దిగుబడి వస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి డాక్టర్ ఏ.రామకృష్ణ బాబు, యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ తెలిపారు. బుధవారము మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలోని రైతు వేదికలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ, రామలింగంపల్లి గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు అలాగే అగ్గి తెగులు లాంటి వాటికి రైతులు ఇప్పటి ముబ్బడిగా పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారూ తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. అధికమించడానికి సమగ్ర వ్యవసాయ పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురుగులు తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. రైతులు కాండంతొలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎలా ఉపయోగించాలని తద్వారా ఈ పురుగులను ముందుగానే పసికట్టి అవసరమైనప్పుడు ఎలా నివారించుకోవాలో వివరించారు. ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి తగ్గించి వ్యవసాయ పనులు చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటను మంచి దిగుబడిని సాధించి మార్కెట్‌లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. అనంతరము 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పరాన్న జీవులను, వేప నూనె, సుడోమోనోస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఎజాజ్ అలీ ఖాన్, విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి, రైతులు పాల్గొన్నారు.

# వోట్ ఫర్ శూర్ అనే నినాదంతో 5కె రన్




లోక్‌సభ ఎన్నికలు 2024లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు నాగార్జునా సాగర్ నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ మండల కేంద్రమైన నిడుమనూరులో ఐ వోట్ ఫర్ శూర్ అనే నినాదంతో 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ మే 13న జరుగు లోక్‌సభ ఎన్నికలలో ఓటర్లు అందరూ కూడా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పోలీసు, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం

శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండలంలోని గురజాల గ్రామంలో మూసీ నది ఒడ్డున 400 సంవత్సరాల పూర్వం వెలసిన శ్రీ విశాలాక్షీ సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి



పునఃవిగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్ట, స్వామి వారి కళ్యాణం భక్త జన సమూహం మధ్య కన్నుల పండుగగా జరిగింది. ఈ ఆలయంలో గణపతి, సుబ్రహ్మణ్య, వీరభద్ర, చండీశ్వర్, నవగ్రహ, సర్ప మూర్తులను వేద మంత్రాల మధ్య ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొడవకంటి సుబ్రహ్మణ్య శర్మ, మాజీ సర్పంచులు మారం వేణుగోపాల్ రెడ్డి, గూని మల్లయ్య, ఎంపిటిసి నక్క శంకరమ్మ, మల్లేష్, కోక యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు పొన్నబోయిన వెంకన్న, యల్మకంటి యాదయ్య, అలకుంట్ల కృష్ణ, పనికర కమలాకర్, అలకుంట్ల వెంకన్న, నర్సింహ్మా చారి, యల్లయ్య దాతలు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ ఫీజును వెంటనే తగ్గించాలి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే 200, 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ 1000 రూపాయలు, 2 పేపర్లకు 2000 రూపాయలు ఫీజు పెట్టడం సరికాదని, ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని, వెంటనే టెట్ ఫీజును తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిజెపి చేనేత సెల్ మండల కన్వీనర్‌గా వనం సత్యనారాయణ



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ చేనేత సెల్ మండల కన్వీనర్‌గా వనం సత్యనారాయణ ఎంపికైనట్లు అధ్యక్షులు చినుకుని మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం చేనేత సెల్ మండల కన్వీనర్ వనం సత్యనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ పార్టీ ఉమ్మడి, నల్గొండ, ఖమ్మం జిల్లాల సభ్యత్వ నమోదు

## రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్

నాగారం మేజర్ న్యూస్ః డీఎస్పీ పార్టీలో సభ్యత్వం తీసుకొని పార్టీ ఎదుగుదలకి ముందుండి కృషి చేయడంతో మహనీయుల కలలు సహకారం అవుతాయని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు విశారదన్ మహారాజ్ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పీడిత ప్రజల బీసీ, ఎస్సీ. ఎస్టీ పక్షాన నిలబడి పోరాడతున్న ఏకైక పార్టీ మన ధర్మ సమాజ పార్టీ అని, బహుజనుల సొంత పార్టీలో సభ్యత్వం తీసుకోవడం మహనీయుల కళలను సహకారం చేసినంత గొప్పగా ఉందన్నారు. మొదటిగా సభ్యత్వాన్ని నాగారం మండల కేంద్రానికి చెందిన డిఎస్పీ జిల్లా నాయకులు డి. విజయరామరాజు మహారాజ్,



నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, గైగుల్ల నిరంజన్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజ్ , ఉమ్మడి నల్గొండ జిల్లా రీజినల్ ఇంచార్జ్ రాంబాబు మహారాజ్, కార్యదర్శి రాసాల వినోద్ కుమార్ యాదవ్, సూర్యాపేట జిల్లా ముఖ్య నాయకులు కిరణ్, శ్రీనివాస్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలి



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : సహకారం బ్యాంకుల ద్వారా రైతులతో వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మేళ్లచెరువు సహకార కే ంద్ర బ్యాంక్ మేనేజర్ సంగటి సతీష్ అన్నారు. బుధవారం రేవూరు, రామాపురం, దొండపాడు, చింతలపాలెం గ్రామాలలో సహకారం బ్యాంకు మేళ్లచెరువు శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ ద్వారా వ్యవసాయ అనుబంధ రుణాలతో పాటు గోల్డ్‌లోన్స్, ఫిక్సడ్ డిపాజిట్లు, లాకర్ సదుపాయం కల్పిస్తున్నట్లు అయన అన్నారు. అదే విధంగా బిజినెస్‌లోన్స్ రైతు పిల్లలు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు వేగంగా రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సహకారం బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ఉమ్మడి మేళ్లచెరువు మండల ప్రజలు ఉపయోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అబ్దుల్ రఫీ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా ఫణిగిరి సీతారామచంద్ర స్వామి రథోత్సవం



నాగారం మేజర్ న్యూస్ః నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి డప్పు వాయిద్యాలతో మూడు మొఖాల స్వామి వరకు రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవ సందర్భంగా సీతారాములవార్ల ఆంజనేయ స్వామిల వేషాదారణ, మహిళల కోలాట బృందాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్ద ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, వైస్ చైర్మన్ కల్లెట్లపల్లి సోమయ్య, నాతీ వీరమల్లు, రామ్ రెడ్డి, తదితర భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రథోత్సవం

### ఆకట్టుకున్న మహిళల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు





భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారము ఆలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో పురపాలక వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కౌన్సిలర్ మోటే రజిత రాజు, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య ,గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు,కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, కర్నాటి గణేష్, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ…నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో ''రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం…! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరువుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇపుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు… ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హొయలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం.

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్



భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : స్వాతంత్రమంటే పాలకులు మారడం కాదు, సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషీ స్వేచ్ఛగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి,యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్ లో భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.పట్టణ కార్యదర్శి పగడాల శివ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇరవై మూడేళ్ళ వయసులో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించి, నేటికీ యువతరానికి ఆదర్శంగా నిలిచిన మహాయోధులు భగత్ సింగ్ అని, వారి చైతన్య స్ఫూర్తితో దేశంలోని సమస్యలపై పోరాడాలని, దేశంలో కార్పొరేట్ల కోసం ప్రభుత్వ ఆస్తులన్నిటినీ ప్రయివేటు పరం చేస్తున్న మోడీ, దేశ సమస్యల నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడం కోసం దేవుడు మతం అంటూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ హిందూ ముస్లింల గొడవలకు కారణమవుతున్నాడన్నారు.ఏ ఎన్నికల ప్రచారానికి వచ్చినా దేవుడి పేరుతో రెచ్చగొట్టే ప్రసంగాలు తప్ప ,ప్రజల అభివృద్ధికి దోహదపడే ఏ పథకాల గురించి, సంస్కరణల గురించి మాట్లాడడం లేదు. భగత్ సింగ్ ఇచ్చిన ఉత్తేజంతో యువతరం తమ పనులను చేసుకుంటూనే సమాజంలోని సమస్యలపై పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పేపర్ స్కాములపై సరైన విచారణ చేసి,దోషులని శిక్షించాలని, ప్రతినెలా మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలను వెంటనే ఇవ్వాలని, ఏదైతే భగత్ సింగ్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడో, ఆ విదంగా దోపిడీ పీడన లేని నూతన సమాజం కోసం యువతరం, ప్రజలూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్.జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, ఉదయ్, ఉదయ్ కిరణ్, సూరిబాబు, సుధాకర్, సతీశ్, నోముల శివకుమార్, నాగరాజు, సతీష్, గోవర్ధన్, మహేష్, సతీష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే సిపియం అభ్యర్థి

# ఎండి.జహంగీర్‌ను గెలిపించండి

## కార్పోరేట్లకు ఊడిగం చేసే బిజేపిని ఓడించండి

## కాంగ్రేస్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## చెరుపల్లి సీతారాములు

## సిపియం కేంద్ర కమిటి సభ్యులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపియం అభ్యర్థి. ఎండి. జహాంగీర్ ను ప్రజలు ఆదరించి గెలిపించాలని, సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం సిపియం




కార్యాలయంలో భువనగిరి సిపియం పార్లమెంటు అభ్యర్థి.ఎండి. జహంగీర్ తో ఆయన కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, గత 35 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలకు సారద్యం వహించిన మచ్చ లేని నాయకుడు, ఎండి. జహాంగీర్ ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని, బిజేపి,కాంగ్రేస్,బిఆర్ఎస్ నిలిపిన అభ్యర్థులతో పోల్చినపుడు,ఎండి, జహంగీర్ ప్రజానాయకుడు అని, ఆయన అన్నారు. బిజేపి దేశాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించి రాజ్యగ మౌళిక అంశాల ద్వంసం చేస్తుంది. అవినీతిని చట్టబద్దం చేసి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో లక్షల కోట్లను ఎన్నికలకు ఉపయోగించుకుంటుందన్నారని. అవినీతి లేని దేశాన్ని నిర్మిస్తామని చెబుతున్న బిజేపి ప్రభుత్వం గనులు దోచిన దొంగ గాలి జనార్ధన్ ను బిజేపిలో చేర్చుకుందన్నారని, ఆయన అన్నారు. సిబిఐ,ఇడి వంటి సంస్థల ద్వారా ప్రాంతీయ పార్టీలను ప్రలోభపెట్టి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూందన్నారని.ఈ కోవలోనే ముఖ్యమంత్రులు సోరేన్,కేజ్రీవాల్ లను అరెస్టు చేసింది. ప్రపంచంలోనే కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వం బిజేపి, ఆయన అన్నారు. దేశ ఐక్యతను విచ్చిన్నం చేసే బిజేపిని ఎన్నికల్లో ఓడించాలని.చెరుపల్లి సీతారాములు అన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని.వరి పంటకు ఐదు వందలు బోనస్ ఈ యాసంగి నుండి అమలు చేయాలి.రైతు బందు ఇవ్వాలి,వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ కొనసాగించి కరువు మూలంగా నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని, ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు పదిలక్షల ఎకరాల భుమిని పంచితే భువనగిరి పార్లమెంటు పరిదిలోనే నాలుగు లక్షల ఎకరాల భూమి ఉన్నది. అలాంటి మహాపోరాట యోదుల వారసుడిగా ముందుకొస్తున్న సిపియం అభ్యర్థి.ఎండి జహాంగీర్ ను గెలిపించాలని, చెరుపల్లి సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేక అశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్,మీర్ ఖాజాఅలీ,బల్గూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మంచి నీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టాలి

## ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో నీటి ఎద్దడికి అధికారులు చర్యలు చేపట్టాలని, ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు, వరి పంటలకు వస్తున్న వ్యాధుల గురించి రైతుల పంట పొలాల దగ్గరికి వెళ్లి వ్యాధి నివారణకు కావలసిన చర్యలను రైతులకు తెలపాలని, ఏఓ పద్మావతిని ఎంపీటీసీ దోమల సతీష్ ప్రశ్నించారు. అనంతరం సభలో తహసిల్దార్ లాల్ బహుదూర్ మాట్లాడుతూ, ఎంపీ ఎన్నికల కోడ్ ఉన్నందున గ్రామాల్లో అనుమతి లేకుండా మీటింగ్ లు పెట్టరాదని, గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన దిమ్మలను శిలాఫలకాలను పూర్తిగా కప్పివేయాలని స్పెషల్ అధికారులకు, ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ ,ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,వేమవరం సుదీర్ బాబు, దోమల సతీష్, వనం హర్షిని చంద్రశేఖర్,మాదూరి జ్యోతి రామచంద్రరావు,గోర్గె నర్సింహ్మా,గాదె పారిజాత ముకుంద, గోగు పద్మ సత్తయ్య, ఏనుగు పుష్పమ్మ వేంకట్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, వివిధ గ్రామాల ప్రత్యేక అదికారులు, ఎంపిఓ అంజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ.11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృూఎషి మొత్తం ప్రకృూఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృూఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

# పోటీ పరీక్షలకు ఫీజ్ తగ్గించాలి

## నాగార్జున ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటి కాలనీలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అడ్డగోలుగా అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగుల యువతకు ఏదైతే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించారో అదే విధంగా ఉచితంగా అన్ని ఉద్యోగుల పోటీ పరీక్షలకు అప్లికేషన్లు తీసుకుంటామని చెప్పారు కానీ ఇప్పుడు ఒక్కొక్క అప్లికేషన్‌కు అనగా టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఒక్కొక్క దానికి వేయి రూపాయల ఫీజు నిర్ణయించడం జరిగినది. కావున తక్షణమే రద్దు చేసి ఆన్‌లైన్‌లో ఉచితంగా తీసుకొనే విధంగా నియమ, నిబంధనను పెట్టి నిరుపేద విద్యార్థులకు న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో సీఎం రేవంత్ రెడ్డి హంగు, ఆర్భాటాలతో ఎల్.బి. స్టేడియంలో కేసీర్ చేపట్టిన పోలీస్ ఉద్యగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి గొప్పలు చెప్పుకొని ఇప్పటి వరకు 615 మంది ఎక్సైజ్ పోలీస్ ఉద్యోగస్థులకు శిక్షణ ఇవ్వకుండా జాప్యం చేస్తూ నిరుద్యోగుల జీవితలతో చెలగాటం ఆడుతున్న కావున తక్షణమే సీఎం రేవంత్ రెడ్డీ స్పందించి పోలీస్ శిక్షణ అందించి ఉద్యగోస్థులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు క్రాంతి యాదవ్, రొమ్ముల నాగయ్య, నోముల శంకర్ యాదవ్, సురేష్ రెడ్డి, సుందర్, కిరణ్ వెంకన్న, హరీష్, గణేష్ పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 13,71,064.

# ఆత్మకూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బుధవారం ఆత్మకూరు మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్‌ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలిచిన వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆలేరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బీర్ల ఐలయ్యని గెలిపించినట్టుగానే ఎంపీ ఎలక్షన్స్‌లో భారీ మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఆత్మకూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు రంగ పరశురాములు గౌడ్,బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి నరసింహ గౌడ్‌తో పాటు కోరే అశోక్,కొండపల్లి సాంబ, గట్టు శేఖర్, కోరే కుమార్, కొండపల్లి నవీన్, గుండెగాని వినయ్, ఎలిమినేటి పుల్లయ్య, కసరబోయిన కుమార్, జట్ట నాగరాజు తదితరులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# కాంగ్రెస్ ఢిల్లీలో ఉంటుంది, గల్లీలో ఉంటుంది



మోత్కూర్ మేజర్ న్యూస్: బిజెపి నాయకులు ఢిల్లీలో ఉంటే చాలు గల్లీలో వద్దని మాట్లాడుతున్నారనీ, టీఆర్ఎస్ మొత్తం కొట్టుకపోయిందని, ఒక్క కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఉంటుంది, గల్లీలో ఉంటుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన చూసి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. తాను అధికారంలోకి వచ్చి నాలుగు నెలలలోనే సుమారు 13 కోట్లతో సీసీ రోడ్లు వేయించినట్లు, ప్రతి గ్రామంలో కొంత అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బునాదిగాని కాలువ పూర్తి చేయనున్నట్లు, మోత్కూరులో బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

## నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి





చండూర్, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో పలు మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ నిర్వహించామని నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, ఫ్లాగ్ మార్చ్ కవాతును చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా ఐటిబిపి కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటయ్య, చండూర్ ఎస్సై సురేష్, కనగల్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో

# నిరసనతో దద్దరిల్లిన కలెక్టరేట్

## ఐఎంఎ అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి






చివ్వెంల మేజర్ న్యూస్: జర్నలిస్టులపై ఐఎంఏ వారి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఐక్యజర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఐక్య జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐక్య జర్నలిస్టుల సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులను ఐఎంఏ వారు నల్ల గొర్రెలతో పోల్చడం ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే వారి మాటలు ఉపసంహరించుకొని తక్షణమే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని జర్నలిస్టుల జేఏసీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.